
షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL 16448

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక




సంపుటి : 1 సంచిక : 315 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ మంగళవారం 1 అక్టోబర్ 2024 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 315 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Tuesday 1 October 2024 PAGES : 8 PRICE : 5/-

## మరో 3 వేల కోట్లు అప్పునకు

# సర్కార్ ప్లాన్

- మూడున్నర నెలల్లోనే ఏకంగా ఏడుసార్లు రూ.20,000 కోట్ల అప్పుకు ఏపీ ప్రభుత్వం ఇండెంట్ పెట్టింది.
- తాజాగా అక్టోబర్ 1న నిర్వహించే వేలంలో రూ.3,000 కోట్ల అప్పునకు ప్రభుత్వం ఇండెంట్
- కూటమి ప్రభుత్వం ఆదాయ వనరుల సమీకరణపై దృష్టి
- ఎన్నికల ముందు అనేక హామీలు ఇచ్చిన కూటమి పార్టీలు, వాటిని నెరవేర్చాల్సిన అవసరం ఉంది.
- ఇప్పటివరకు ఆరుసార్లు 17,000 కోట్ల అప్పుకు సెక్యూరిటీ బాండ్లను వేలానికి పెట్టింది.



**విజయవాడ**

ఆంధ్రప్రదేశ్‌లో టీడీపీ కూటమి ప్రభుత్వం సెక్యూరిటీ బాండ్లను వేలానికి పెట్టింది. అధికారంలోకి వచ్చిన మూడున్నర నెలల్లోనే ఏకంగా ఏడుసార్లు రూ.20,000 కోట్ల అప్పుకు ఏపీ ప్రభుత్వం ఇండెంట్ పెట్టింది. అందులో భాగంగానే తాజాగా అక్టోబర్ 1న నిర్వహించే వేలంలో రూ.3,000 కోట్ల అప్పునకు ప్రభుత్వం ఇండెంట్ పెట్టింది. కూటమి ప్రభుత్వం ఆదాయ వనరుల సమీకరణపై దృష్టి పెట్టింది. ఎన్నికల ముందు అనేక హామీలు ఇచ్చిన కూటమి పార్టీలు, వాటిని నెరవేర్చాల్సిన అవసరం ఉంది. అందుకోసం భారీస్థాయిలో నిధులు అవసరం కానుంది. దీంతో ప్రభుత్వం ఆ దిశగా అప్పు కోసం ఆస్తులను ఇండెంట్ పెడుతుంది. అందులో భాగంగా - మిగతా3లో



## ఏపీలో మద్యం షాపుల ఏర్పాటుపై

# రెండురోజుల్లో మార్గదర్శకాలు

- ఆబ్కారీశాఖ మంత్రి కొల్లు రవీంద్ర
- గత టీడీపీ హయాంలో మాదిరిగానే ప్రభుత్వ పర్యవేక్షణలో ప్రైవేట్ షాప్స్ నిర్వహణ జరిగేలా నిర్ణయం
- ఏ జిల్లాలో ఎన్ని షాపులు అనే వివరాలు వెల్లడిస్తాం
- 7 రోజుల పాటు దరఖాస్తులు చేసుకోవచ్చు

**అమరావతి**

ఏపీలో మద్యం షాపుల ఏర్పాటుపై రెండురోజుల్లో మార్గదర్శకాలు జారీ చేయనున్నామని ఏపీ ఆబ్కారీశాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. గత టీడీపీ హయాంలో మాదిరిగానే ప్రభుత్వ పర్యవేక్షణలో ప్రైవేట్ షాప్స్ - మిగతా3లో

## "ఓం నమో నారాయణాయ"

# కీరవాణికి ధన్యవాదాలు

- లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వినియోగం భక్తి భావం కలిగిన ప్రతి ఒక్కరినీ తీవ్ర ఆవేదన కలిగించింది
- ఈ ఆవేదన నుంచే ప్రాయశ్చిత్త దీక్ష ప్రారంభించాం
- దీక్ష సంఘీభావంగా జనసేన నాయకులు, వీర మహిళలు ఓం నమో నారాయణాయ మంత్రం పఠిస్తున్నారు



**అమరావతి**

ప్రముఖ సంగీత దర్శకులు ఎం.ఎం.కీరవాణికి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ధన్యవాదాలు తెలియజేశారు. "ఓం నమో నారాయణాయ" మంత్రాన్ని ప్రజానీకం పఠించేందుకు అనువుగా ఆడియో రికార్డు రూపొందించినందుకు గాను కీరవాణికి ఉపముఖ్యమంత్రి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలిపారు. ఈ మేరకు పవన్ సోమవారం ప్రెస్‌నోట్‌ను విడుదల చేశారు. తిరుమల మహా ప్రసాదం లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వినియోగం భక్తి భావం కలిగిన ప్రతి ఒక్కరినీ తీవ్ర ఆవేదన కలిగించిందన్నారు. ఈ ఆవేదన నుంచే ప్రాయశ్చిత్త దీక్ష ప్రారంభించినట్లు తెలిపారు. ఈ దీక్షకు సంఘీభావంగా జనసేన నాయకులు, వీర మహిళలు, జన సైనికులతో పాటు ధార్మిక విశ్వాసాలు కలిగినవారందరూ ఆలయాల్లో పూజలు, హోమాలు, భజనలు చేస్తున్నారన్నారు. వారంతా ఓం నమో నారాయణాయ మంత్రం పఠిస్తున్నారని చెప్పారు. అందుకు అనువుగా కీరవాణి ఆడియో రికార్డు చేశారని.. ఇందులో భాగం పంచుకున్న సంగీత కళాకారులకు, సాంకేతిక నిపుణులకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ధన్యవాదాలు తెలియజేశారు. కాగా.. తిరుమల లడ్డూ - మిగతా3లో



## 2047లో వికసిత్ భారత్‌ను ఖర్గే కళ్లారా చూడాలి

- కాంగ్రెస్ అధ్యక్షుడిపై అమిత్ షా నిప్పులు..
- 'కశ్మీర్‌లో ఖర్గే చేసిన వ్యాఖ్యలు విద్వేషంతో కూడుకున్నవి
- ఖర్గే హుందాతనంగా వ్యవహరిస్తారని భావించా. ఆయన ఇతర కాంగ్రెస్ నేతల మాదిరిగా మాట్లాడారు.
- ఆ పార్టీ నేతలకు మోదీ గురించి ఆలోచించడం తప్ప మరో ఆలోచన లేదు

## మతాన్ని, రాజకీయాలను

# కలపవద్దు

- కనీసం దేవుళ్లనైనా రాజకీయాలకు దూరం పెట్టండి
- తిరుమల లడ్డూ కల్తీపై పిటిషన్లు... సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు
- తిరుమల లడ్డూ తయారీలో జంతు నెయ్యిని వాడినట్లు వస్తున్న ఆరోపణలపై సమగ్రమైన రీతిలో ఆధారాలు లేవు




**న్యూఢిల్లీ**

తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీలో కల్తీ నెయ్యి వాడకం వివాదంపై సుప్రీంకోర్టు ఘాటుగా స్పందించింది. దేవుడిని రాజకీయాలకు దూరంగా ఉంచాలని హితవుపలికింది. లడ్డూలో కల్తీ నెయ్యి వినియోగించారనడానికి ఆధారాలు ఏమైనా ఉన్నాయా అని ప్రభుత్వం తరఫున న్యాయవాది ముకుల్ రోహత్గీని జస్టిస్ బి ఆర్ గవాయ్, జస్టిస్ కేవీ వి బాలకృష్ణన్ ధర్మాసనం ప్రశ్నించింది. కల్తీ నెయ్యిని లడ్డూలో వాడారో లేదో పూర్తిగా తెలియకుండా ముఖ్యమంత్రి ఎలా ప్రకటన చేస్తారని సుప్రీంకోర్ట్ నిలదీసింది. ఈ అంశంపై - మిగతా3లో

## మంగళగిరి నియోజకవర్గం నుంచి

# స్కిల్ సెన్సస్‌కు శ్రీకారం

- ఏపీ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న స్కిల్ సెన్సస్ కార్యక్రమం
- ఎన్నికల్లో ఇచ్చిన హామీ కార్యరూపం దాల్చుతున్న వైనం
- మంగళగిరి నియోజకవర్గంతో పాటు తుళ్లూరు మండలంలో పైలట్ ప్రాజెక్టు
- 1,61,421 కుటుంబాల నుంచి వివరాల సేకరణ



**మంగళగిరి**

దేశంలోనే తొలిసారిగా ఆంధ్రప్రదేశ్ లో ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న స్కిల్ సెన్సస్ ప్రాజెక్టుకు మంత్రి నారా లోకేశ్ ప్రాతినిధ్యం వహిస్తున్న మంగళగిరి నుంచి శ్రీకారం చుట్టారు. పైలట్ ప్రాజెక్టుగా మంగళగిరి అసెంబ్లీ నియోజకవర్గంతో పాటు తుళ్లూరు మండలంలో స్కిల్ సెన్సస్ చేపట్టనున్నారు. స్కిల్ సెన్సస్ కోసం 100 గ్రామ సచివాలయాల పరిధిలో సెన్సస్ సేకరణకు సంబంధించిన లాగిన్ ఇచ్చారు. 675 మంది ఎన్యుమరేటర్లు మంగళగిరి నియోజకవర్గంలో 1,35,914 గృహాలు, తుళ్లూరు మండలంలో 25,507 గృహాలు కలిపి మొత్తం 1,61,421 కుటుంబాల నుంచి స్కిల్ సెన్సస్ చేపట్టనున్నారు. ఇందుకు అవసరమైన మొబైల్ యాప్ సిద్ధం చేశారు. ఎన్యుమరేటర్ల శిక్షణ కూడా పూర్తయింది. ఫీల్డ్ టీమ్స్ కు సహాయం చేసేందుకు టెక్నికల్ టీమ్ లను కూడా ఏర్పాటుచేశారు. - మిగతా3లో

## జగన్ మతం మానవత్వం కాదు.. కరత్వం

- ఏపీ మంత్రి అనగాని ఎద్దేవా
- భక్తుల మనోభావాలు గౌరవించి జగన్‌ను డిక్లరేషన్ ఇవ్వమంటే, హిందూయిజంపై దాడి చేస్తున్నారు
- తప్పు ఒప్పుకోలేక, క్షమాపణ చెప్పలేక వంకర మాటలు మాట్లాడుతున్నారు
- దేశాన్ని, మతాన్ని కించపరిచేలా జగన్ చేసిన వ్యాఖ్యలు బాధాకరం



**అమరావతి**

దేశాన్ని, మతాన్ని కించపరిచేలా మాజీ సీఎం వైఎస్ జగన్ చేసిన వ్యాఖ్యలు బాధాకరమని ఏపీ మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. ఎన్టీఆర్ భవన్‌లో 100 రోజుల పాలన %-% అభివృద్ధి సంక్షేమాలు పేరిట ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్‌ను మంత్రి వీక్షించారు. అనంతరం మంత్రి సత్యప్రసాద్ మాట్లాడుతూ.. భక్తుల మనోభావాలు గౌరవించి జగన్‌ను డిక్లరేషన్ ఇవ్వమంటే, హిందూయిజంపై దాడి చేస్తున్నారని మండిపడ్డారు. తన మతం మానవత్వం అని చెప్పుకుంటున్న జగన్‌ది కరత్వమని అనగాని సత్యప్రసాద్ విమర్శించారు. కల్తీ లడ్డూ వ్యవహారంలో జరిగిన తప్పు ఒప్పుకోలేక, క్షమాపణ చెప్పలేక వంకర మాటలు మాట్లాడుతున్నారని అన్నారు. త్వరలోనే రెవెన్యూ సదస్సులు ప్రారంభిస్తామని అనగాని సత్యప్రసాద్ తెలిపారు. రీసర్వే సమస్యల పరిష్కారంపై మళ్లీ దృష్టి - మిగతా3లో

# మతాన్ని, రాజకీయాలను కలపవద్దు

-మొదటిపేజీ తరువాయి

విచారణకు ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని(సిట్) నియమించిన అనంతరం కల్తీ నెయ్యిపై మీడియా ముందు ప్రకటన చేయడంపై ధర్మాసనం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఇటువంటి ప్రస్తుత పరిస్థితుల్లో కొత్తగా నియమించిన సిట్ సరిగ్గా విచారణ జరపగలదా? అన్న సందేహాలు ఉన్నాయని న్యాయస్థానం పేర్కొంది.

స్వామి వారి లడ్డూ ప్రసాదం తయారీలో కల్తీ నెయ్యిని వినియోగించినట్లు ఎలా తెలిసిందంటూ సుప్రీంకోర్ట్ సందేహం వ్యక్తం చేసింది. అలాగే స్వామి వారి ప్రసాదం లడ్డూని పరీక్షల కోసం ల్యాబ్‌కి ఎప్పుడు పంపారని ముకుల్ రోహాత్గిని ధర్మాసనం ప్రశ్నించింది. ఈ అంశంపై కేంద్ర ప్రభుత్వం విచారణ జరిపితే బావుంటుందని ధర్మాసనం అభిప్రాయపడింది. అనంతరం ఈ కేసు విచారణను జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కేవీ బాలకృష్ణన్ ధర్మాసనం గురువారానికి వాయిదా వేసింది.

ఈ మేరకు తిరుమల లడ్డూ వివాదంపై జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కేవీ విశ్వనాథన్ ధర్మాసనం సోమవారం విచారణ జరిపింది. తిరుమల స్వామి వారి లడ్డూ ప్రసాదం తయారీలో కల్తీ నెయ్యి వినియోగించినట్లు ఆరోపణలు నేపథ్యంలో ఈ అంశంలో నిజం నిగ్గు తేల్చాలంటూ బీజేపీ సీనియర్ నేత సుబ్రహ్మణ్య స్వామి, వైసీపీ సీనియర్ నేత వైవీ సుబ్బారెడ్డి వేర్వేరుగా సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలు చేసిన సంగతి తెలిసిందే. వీటిపై సుప్రీంకోర్టులో ఇవాళ (సోమవారం) విచారణ జరిపింది. గత ప్రభుత్వ హయాంలో తిరుమల




శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీలో కల్తీ నెయ్యి వినియోగించినట్లు ఎన్‌డీడీబీ నివేదిక స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో ప్రపంచవ్యాప్తంగా ఉన్న శ్రీవారి భక్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘోర అపచారం జరిగిన నేపథ్యంలో శ్రీవారి ఆలయంలో శాంతి హోమాన్ని తిరుమల తిరుపతి దేవస్థానం నిర్వహించింది. అలాగే సంప్రోక్షణ కార్యక్రమాన్ని సైతం చేపట్టింది. అందులోభాగంగా ఆనంద నిలయంతో పాటు తిరుమల మాఢవీధుల్లో సైతం సంప్రోక్షణ నిర్వహించింది. మరోవైపు తిరుమల లడ్డూ కల్తీ నెయ్యి వ్యవహారాన్ని ప్రత్యేక దర్యాప్తు బృందంతో విచారణ జరపాలని చంద్రబాబు ప్రభుత్వం నిర్ణయించింది. గుంటూరు ఐజీ సర్వ శ్రేష్టి త్రిపాఠి నేతృత్వంలో సిట్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. దీంతో శనివారం సిట్ బృందం తిరుమల చేరుకుని.. తన దర్యాప్తును ప్రారంభించింది.

# మరో 3 వేల కోట్లు అప్పునకు సర్కార్ ప్లాన్

-మొదటిపేజీ తరువాయి

ప్రభుత్వానికి చెందిన సెక్యూరిటీ బాండ్లను కూటమి ప్రభుత్వం వేలానికి పెట్టింది. ఇప్పటివరకు ఆరుసార్లు 17,000 కోట్ల అప్పుకు సెక్యూరిటీ బాండ్లను వేలానికి పెట్టింది. తాజాగా అక్టోబర్ 1న నిర్వహించే సెక్యూరిటీస్ వేలంలో మరో రూ. 3,000 కోట్ల అప్పుకు ఇండెంట్ ప్రభుత్వం ఇండెంట్ పెట్టింది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) కోర్ బ్యాంకింగ్ సొల్యూషన్ (ఈ-కుబేర్) వేలం వేయనుంది. కాంపిటీటివ్, నాన్ కాంపిటీటివ్ బిడ్స్ రూపంలో ఆర్బీఐ వాటిని విక్రయిస్తుంది.

**జూన్ 11న రూ.2,000 కోట్లు**

కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే జూన్ 11న నిర్వహించిన స్టేట్ గవర్నమెంట్ సెక్యూరిటీస్ వేలంలో రూ. 2,000 కోట్ల (రూ.500 కోట్లు, రూ.500 కోట్లు, రూ.1,000 కోట్లు) అప్పుకు రాష్ట్రంలోని టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ప్రభుత్వం ఇండెంట్ పెట్టింది. ఇందులో రూ.500 కోట్ల విలువ చేసే రెండు సెక్యూరిటీ బాండ్ల, రూ.1,000 కోట్ల విలువ చేసే ఒక సెక్యూరిటీ బాండ్ ఏపీ ప్రభుత్వం వేలానికి పెట్టింది. ఈ బాండ్ల కాల పరిమితి నిర్ణయించింది. మొదటి రూ.500 కోట్ల బాండు 15 ఏళ్లు, రెండో రూ.500 కోట్ల బాండు 19 ఏళ్లు, రూ.1,000 కోట్ల బాండ్ 21 ఏళ్ల కాల పరిమితి ఉంటుంది.

**జూన్ 25న రూ. 2,000 కోట్లు**

జూన్ 25న నిర్వహించిన స్టేట్ గవర్నమెంట్ సెక్యూరిటీస్ వేలంలో రూ. 2,000 కోట్ల (ఒక్కొక్కటి రూ.1,000 కోట్లు చొప్పున రెండు బాండ్లు) అప్పునకు రాష్ట్రంలోని టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ప్రభుత్వం ఇండెంట్ పెట్టింది. ఇందులో రూ.1,000 కోట్ల విలువ చేసే రెండు సెక్యూరిటీ బాండ్లను ఏపీ ప్రభుత్వం వేలానికి పెట్టింది. ఈ బాండ్ల కాల పరిమితి నిర్ణయించింది. మొదటి రూ.1,000 కోట్ల బాండు 11 ఏళ్లు, రెండో రూ.1,000 కోట్ల బాండు 20 ఏళ్ల కాల పరిమితి ఉంటుంది.

**జులై 2న రూ.5,000 కోట్లు**

జులై 2న నిర్వహించిన స్టేట్ గవర్నమెంట్ సెక్యూరిటీస్ వేలంలో రూ. 5,000 కోట్ల (ఒక్కొక్కటి రూ.1,000 కోట్లు చొప్పున ఐదు బాండ్లు) అప్పుకు రాష్ట్రంలోని టీడీజీ, జనసేన, బీజేపీ కూటమి ప్రభుత్వం ఇండెంట్ పెట్టింది. ఇందులో రూ.1,000 కోట్ల విలువ చేసే ఐదు సెక్యూరిటీ బాండ్లను ఏపీ ప్రభుత్వం వేలానికి పెట్టింది. ఈ బాండ్ల కాల పరిమితి నిర్ణయించింది. మొదటి రూ.1,000 కోట్ల బాండు 9 ఏళ్లు, రెండో రూ.1,000 కోట్ల బాండు 12 ఏళ్లు, మూడు రూ.1,000 కోట్ల బాండు17 ఏళ్లు, నాలుగో రూ.1,000 కోట్ల బాండు 21 ఏళ్లు, ఐదో రూ.1,000 కోట్ల బాండు 24 ఏళ్ల కాల పరిమితి ఉంటుంది.

**జులై 16న రూ. 2,000 కోట్లు**

జులై 16న నిర్వహించిన స్టేట్ గవర్నమెంట్ సెక్యూరిటీస్ వేలంలో రూ. 2,000 కోట్ల (ఒక్కొక్కటి రూ.1,000 కోట్లు చొప్పున రెండు బాండ్లు) అప్పుకు రాష్ట్రంలోని టీడీజీ, జనసేన, బీజేపీ కూటమి ప్రభుత్వం ఇండెంట్ పెట్టింది. ఇందులో రూ.1,000 కోట్ల విలువ చేసే రెండు సెక్యూరిటీ బాండ్లను ఏపీ ప్రభుత్వం వేలానికి పెట్టింది. మొదటి రూ.1,000 కోట్ల బాండు 16 ఏళ్లు, రెండో రూ.1,000 కోట్ల బాండు 19 ఏళ్ల కాల పరిమితి ఉంటుంది.

**జులై 30న రూ. 3,000 కోట్లు**

జులై 30న నిర్వహించిన స్టేట్ గవర్నమెంట్ సెక్యూరిటీస్ వేలంలో రూ. 3,000 కోట్ల (ఒక్కొక్కటి రూ.1,000 కోట్లు చొప్పున మూడు బాండ్లు) అప్పుకు రాష్ట్రంలోని టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ప్రభుత్వం ఇండెంట్ పెట్టింది. ఇందులో రూ.1,000 కోట్ల విలువ చేసే మూడు సెక్యూరిటీ బాండ్లను ఏపీ ప్రభుత్వం వేలానికి పెట్టింది. మొదటి రూ.1,000 కోట్ల బాండు 15 ఏళ్లు, రెండో రూ.1,000 కోట్ల బాండు 20 ఏళ్లు, మూడో రూ.1,000 కోట్ల బాండు 25 ఏళ్ల కాల పరిమితి ఉంటుంది.

**ఆగస్టు 27న రూ. 3,000 కోట్లు**

ఆగస్టు 27న నిర్వహించిన స్టేట్ గవర్నమెంట్ సెక్యూరిటీస్ వేలంలో రూ. 3,000 కోట్ల (ఒక్కొక్కటి రూ.1,000 కోట్లు చొప్పున మూడు బాండ్లు) అప్పుకు రాష్ట్రంలోని టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ప్రభుత్వం ఇండెంట్ పెట్టింది. ఇందులో రూ.1,000 కోట్ల విలువ చేసే మూడు సెక్యూరిటీ బాండ్లను ఏపీ ప్రభుత్వం వేలానికి పెట్టింది. మొదటి రూ.1,000 కోట్ల బాండు 12 ఏళ్లు, రెండో రూ.1,000 కోట్ల బాండు 17 ఏళ్లు, మూడో రూ.1,000 కోట్ల బాండు 22 ఏళ్ల కాల పరిమితి ఉంటుంది.

**అక్టోబర్ 1న రూ. 3,000 కోట్లు**

తాజాగా అక్టోబర్ 1న నిర్వహించనున్న స్టేట్ గవర్నమెంట్ సెక్యూరిటీస్ వేలంలో రూ. 3,000 కోట్ల (ఒక్కొక్కటి రూ.1,000 కోట్లు చొప్పున మూడు బాండ్లు) అప్పుకు రాష్ట్రంలోని టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ప్రభుత్వం ఇండెంట్ పెట్టింది. ఇందులో రూ.1,000 కోట్ల విలువ చేసే మూడు సెక్యూరిటీ బాండ్లను ఏపీ ప్రభుత్వం వేలానికి పెట్టింది. మొదటి రూ.1,000 కోట్ల బాండు 14 ఏళ్లు, రెండో రూ.1,000 కోట్ల బాండు 20 ఏళ్లు, మూడో రూ.1,000 కోట్ల బాండు 24 ఏళ్ల కాల పరిమితి ఉంటుంది.

ఈ సెక్యూరిటీ బాండ్లను వ్యక్తులు, సంస్థలు కొనుగోలు చేయొచ్చని ఆర్బీఐ తెలిపింది. కాంపిటీటివ్ విధానంలో బాండ్లను కొనుగోలు వారు ఈనెల 27 (మంగళవారం)న ఉదయం 10:30 గంటల నుంచి 11:30 గంటల మధ్య కాంపిటేటివ్ (పోటీ) బిడ్స్‌ను దాఖలు చేయాల్సి ఉంటుందని, అలాగే ఉదయం 10.30 గంటల నుంచి ఉదయం 11 గంటల మధ్య నాన్ కాంపిటేటివ్ (పోటీ లేని) బిడ్స్‌ను దాఖలు చేయాల్సి ఉంటుందని ఆర్బీఐ తెలిపింది.

# సస్పెండ్ దిశగా... కొలికపూడి

**గుంటూరు :** కృష్ణా జిల్లా తిరువూరు టీడీపీ ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు అమరావతి ఉద్యమంలో ఫోకస్ అయిన దళిత నేత.. అమరావతి టాపిక్ వస్తే చాలు టీవీ డిబేట్లలో ప్రత్యక్షమవుతారు. గ్రీన్ కలర్ తలపాగా కట్టుకుని ఉద్యమ స్ఫూర్తి చూపిస్తూ చెలరేగేవారు .. అమరావతి రాజధాని పట్ల ఆయన నిబద్ధత చూసి తెలుగుదేశం పార్టీ ఏరికోరి టికెట్ ఇచ్చింది. తిరువూరు ఎస్సీ రిజర్వ్‌డ్ నియోజకవర్గంలో 1994 నుంచి నల్లగట్ల స్వామిదాసు టీడీపీకి పెద్ద దిక్కుగా ఉంటూ వచ్చారు. రెండు సార్లు ఎమ్మెల్యేగా పనిచేశారు. స్వామిదాసు గత ఎన్నికల ముందు కేశినేని నాని వెంట వైసీపీలో చేరడంతో టీడీపీకి అభ్యర్థి కరువయ్యారు.దాంతో ప్రస్తుత విజయవాడ టీడీపీ ఎంపీ కేశినేని చిన్ని తన అన్న నాని టీమ్‌ని ఓడించడానికి కొలికపూడి పేరు అధిష్టానానికి సిఫార్సు చేశారు. కొలికపూడ వాగ్ధాటి చూసి పార్టీకి పనికొస్తారని భావించి చంద్రబాబునాయుడు అతనికి టికెట్ ఇచ్చారు. కూటమి వేవ్‌లో కొలికపూడి మంచి మెజార్టీతో గెలిచారు. అమరావతి ఉద్యమనేతగా ఫోకస్ అయిన ఆయన్ని తిరువూరు ఓటర్లు అంతలా ఆదరిస్తే గెలిచాక ఆయన తనలోని మరోకోణం చూపిస్తున్నారంట. సమస్యలు చెప్పుకుందామని వెళ్లిన మహిళలను లైంగికంగా వేధిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఎమ్మెల్యే కొలికపూడి శ్రీను ఆగడాలు నియోజకవర్గంలో మితిమీరిపోయాయంటున్నారు. అధికారం చేతిలో ఉందికదా అని రెచ్చిపోతున్నట్లు స్థానికులు చెబుతున్నారు. పేకాట శిబిరాల ఏర్పాటులో ఆయన ఎక్కువ వాటా డిమాండ్ చేస్తున్నారంట. ఒకవేళ ఇవ్వకుంటే భాగస్వామిపై కేసుల అస్త్రం ప్రయోగిస్తున్నారట. ఇటీవల చిట్టేల సర్పంచ్ తుమ్మలపల్లి శ్రీనివాసరావుపై ఎమ్మెల్యే అనుచిత వ్యాఖ్యలు చేయడంతో మనస్థాపానికి గురైన ఆయన భార్య ఆత్మహత్యా యత్నం చేసి ప్రస్తుతం ఆస్పత్రిలో ఉన్నారు.



అలానే ఎ.కొండూరుకు చెందిన ఒకరి దగ్గర ఎన్నికల కోసం కోటి రూపాయలు తీసుకున్న కొలికపూడి ఎమ్మెల్యే అయ్యాక కొలికపూడి రూ.20లక్షలు మాత్రమే ఇచ్చి దిక్కున్న చోటు చెప్పుకోమని అన్నారట.మహిళలు సమస్యలు చెబుదామని ఎమ్మెల్యే కొలికపూడి దగ్గరకు వెళితే వారిని లైంగికంగా వేధిస్తున్నట్లు ఆరోపణలు నియోజకవర్గంలో వినిపిస్తున్నాయి. దీంతో మహిళలు తమ సమస్యలను చెప్పుకునేందుకు ఎమ్మెల్యే దగ్గరకు వెళ్లాలంటే భయపడుతున్నారంట. ఎమ్మెల్యే ఆగడాలు మితిమీరడంతో ఇటు టీడీపీ కార్యకర్తల్లో అటు సామాన్య ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు .. వారంతా రోడ్డెక్కి ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా నిరసనలు తెలిపారు.ఎమ్మెల్యే కొలికపూడిని వెంటనే సస్పెండ్ చేయాలని తిరువూరు టీడీపీ నేతలు డిమాండ్ చేస్తున్నారు. ఓట్లేసి గెలిపించుకున్న ప్రజలే ఇప్పుడు ఛీ ఆ ఎమ్మెల్యే మాకొద్దు .. అంటున్నారు. అసలు కొలికపూడి తమకు ఎమ్మెల్యేగా వద్దంటూ బాహాటంగానే చెప్పేస్తున్నారు. ఎమ్మెల్యే కొలికపూడిపై వచ్చిన లైంగిక ఆరోపణలపై విచారణ జరిపించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఆయనపై కఠిన చర్యలు తీసుకోవాలని విజయవాడలో ధర్నా నిర్వహించి. తర్వాత మంగళగిరి టీడీపీ సెంట్రల్ ఆఫీసుకు వెళ్లి టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, మంత్రి అచ్చెన్నాయుడులను కలిసి ఫిర్యాదు చేశారు .. పార్టీకి నష్టం కలిగించడంతో పాటు కేడర్‌ని, ప్రజల్ని ఇబ్బంది పెడుతున్న ఎమ్మెల్యేపై చర్యలు తీసుకోవాలని కోరారు.ఆ క్రమంలో ఎమ్మెల్యే కొలికపూడి వివాదం టీడీపీ హైకమాండ్ వద్దకు చేరినట్లు తెలిసింది. అసలు ఆయన పనితీరు, ఆయన నియోజకవర్గం ప్రజలకు ఎంతవరకు అందుబాటులో ఉన్నారు అనేదానిపై ఐవీఆర్ఎస్ ద్వారా ప్రజల నుంచి అభిప్రాయసేకరణ చేసినట్లు చెప్తున్నారు. ప్రజలంతా కొలికపూడికి వ్యతిరేకంగా ఓటువేశారంట. ఆయన్ను పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని చెప్పారంట. ఈ అభిప్రాయ సేకరణ అధినేత చంద్రబాబు వద్దకు చేరినట్లు తెలుస్తోంది. పార్టీ షోకాజ్ నోటీసులు కొలికపూడికి జారీచేసే అవకాశాలున్నట్లు సమాచారం. మరి చూడాలి ఈ ఎపిసోడ్ ఏ టర్న్ తీసుకుంటుందో?

## "ఓం నమో నారాయణాయ"... కీరవాణికి ధన్యవాదాలు

-మొదటిపేజీ తరువాయి

ప్రసాదంలో జంతువుల కొవ్వు కలిసిందంటూ నిర్ధారణ అవడం ఎంతటి దుమారాన్ని రేపిందో అందరికీ తెలిసిందే. ఈ విషయాన్ని స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బయటపెట్టారు. లడ్డూ ప్రసాదంలో జంతువుల కొవ్వు కలిసిదంటూ చంద్రబాబు చేసిన ఆరోపణలు ప్రపంచ వ్యాప్తంగా సంచలనం రేపాయి. ప్రతీఒక్కరూ ఈ విషయాన్ని జీర్ణించుకోలేని పరిస్థితి. హిందువులు, హిందూ సంఘాలు, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న శ్రీవారి భక్తులు ఈ విషయాన్ని తీవ్రంగా ఖండించారు. తిరుమల లడ్డూ కల్తీ నెయ్యిపై మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌ను బాధ్యుడిని చేస్తూ హిందూ సంఘాలు, కూటమి నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

**సిట్ విచారణ వేగవంతం..**

అలాగే ఈ విషయాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కూడా సీరియస్‌గా తీసుకున్నాయి. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం టీటీడీ లడ్డూ వివాదంపై ప్రత్యేక విచారణ కమిటీ(సిట్) ఏర్పాటు చేసింది. ఈ వ్యవహారంపై సిట్ అధికారులు లోతుగా విచారణ చేపట్టారు. ఇప్పటికే తిరుమలకు చేరుకున్న సిట్ బృందం సభ్యులు విచారణను ప్రారంభించారు కూడా. 9 మంది అధికారులు 3 బృందాలుగా విడిపోయి విచారణను వేగవంతం చేస్తున్నారు.సిట్ చీఫ్ గుంటూరు కార్గో ఐ.జి. సర్వశ్రేష్ఠ త్రిపాఠి నేతృత్వంలో వచ్చిన అధికారులు విచారణను ముమ్మరం చేశారు.

**ప్రాయశ్చిత్త దీక్ష...**

మరోవైపు తిరుమల శ్రీవారి లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వ్యవహారంపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రాయశ్చిత్త దీక్ష చేపట్టారు. 11 రోజుల పాటు ఈ దీక్షను కొనసాగించారు. దీక్ష విరమణ కోసం ఉపముఖ్యమంత్రి తిరుమలకు వెళ్లనున్నారు. తిరుమల శ్రీవారి చెంత దీక్షను విరమించనున్నారు డిప్యూటీ సీఎం. రేపు (అక్టోబర్ 1) సాయంత్రం అలిపిరి పాదాల మండపం వద్ద ప్రత్యేక పూజలు చేయనున్నారు. రాత్రి నడక మార్గం గుండా తిరుమలకు పవన్ చేరుకోనున్నారు. ఎల్లుండి (అక్టోబర్ 2) ఉదయం శ్రీవారిని దర్శించుకోనున్నారు. దర్శనాంతరం లడ్డూ ప్రసాద విక్రయ కేంద్రాన్ని తనిఖీ చేస్తారు. అక్కడి నుంచి వెంగమాంబ అన్నదాన సత్రానికి చేరుకుని భక్తులకు అందించే అన్న ప్రసాదాలను పరిశీలిస్తారు. క్యూలైన్లను పరిశీలించనున్నారు. దీక్ష విరమణ అనంతరం గురువారం సాయంత్రం 4 గంటలకు కొండ కిందకు చేరుకుంటారు. తిరుపతి నగరంలో ఏర్పాటు చేసిన వారాహి సభలో పాల్గొంటారు. అనంతరం విజయవాడకు తిరుగు ప్రయాణమవుతారు.

## మంగళగిరి నియోజకవర్గం నుంచి స్కిల్ సెన్సస్ కు శ్రీకారం

-మొదటిపేజీ తరువాయి

ఇప్పటికే ఎన్యుమరేటర్లు, కుటుంబాలకు సంబంధించిన మ్యాపింగ్ పూర్తయింది. గ్రామ సచివాలయాలు, స్కిల్ డెవల్ మెంట్ శాఖ, సీడాప్, న్యాక్ విభాగాల సిబ్బంది స్కిల్ సెన్సస్ కార్యక్రమంలో పాలుపంచుకుంటారు. ఈ కార్యక్రమాన్ని స్కిల్ డెవలప్ మెంట్ హెడ్ క్వార్టర్ నుంచి నిరంతరం పర్యవేక్షిస్తారు. పైలట్ ప్రాజెక్టులో ఏమైనా లోపాలు గమనిస్తే సరిదిద్ది రాష్ట్రవ్యాప్తంగా స్కిల్ సెన్సస్ ప్రక్రియను ప్రారంభిస్తారు. యువతలో నైపుణ్యాలను గుర్తించి, అవసరమైన నైపుణ్యాభివృద్ధి అందించడం ద్వారా మెరుగైన ఉద్యోగావకాశాలు కల్పించడం స్కిల్ సెన్సస్ ప్రాజెక్టు ప్రధాన లక్ష్యం.

## జగన్ మతం మానవత్వం కాదు.. కరత్వం..

-మొదటిపేజీ తరువాయి

సారిస్తున్నామని చెప్పారు. రెవెన్యూ సిబ్బంది వరద నష్టంలో నిమగ్నమైనందున రీసర్వే సమస్యల పరిష్కారానికి కొంత గ్యాప్ వచ్చిందని తెలిపారు. కూటమి ప్రభుత్వం 100 రోజుల పాలనపై సర్వత్రా చర్చ జరుగుతోందని అన్నారు.

## ఏపీలో మద్యం షాపుల ఏర్పాటుపై రెండురోజుల్లో మార్గదర్శకాలు

-మొదటిపేజీ తరువాయి

నిర్వహణ జరిగేలా నిర్ణయం తీసుకున్నామని వెల్లడించారు. ఏ జిల్లాలో ఎన్ని షాపులు అనే వివరాలు వెల్లడిస్తామని, 7 రోజుల పాటు దరఖాస్తులు చేసుకోవచ్చని సూచించారు. సెలవుల మధ్యలో రెండురోజుల పాటు సెలవులు వస్తున్నాయని తెలిపారు. పదో రోజున డ్రా తీస్తామని వివరించారు. దసరా పండుగకు ముందే మద్యం షాపులు అందుబాటులోకి వస్తాయని స్పష్టం చేశారు. ఒక్కో దరఖాస్తుకు రూ. 2 లక్షల ఫీజుగా నిర్ణయించామని, ఒక వ్యక్తి ఎన్ని దరఖాస్తులనైనా వేయవచ్చన్నారు. మద్యం ప్రియులకు అన్ని రకాల బ్రాండ్లు అందే విధంగా పారదర్శకంగా అందిస్తున్నామని తెలిపారు. రూ. 99 రూపాయలకే నాణ్యమైన మద్యాన్ని సామాన్యులకు అందిస్తామని వెల్లడించారు.

## కొలికపూడి మాకు వద్దంటూ... టీడీపీకి పంచాయితీ



**విజయవాడ :** తిరువూరు టీడీపీ పంచాయితీ మంగళగిరికి చేరింది. ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావుపై టీడీపీ నేతలు, కార్యకర్తలు పార్టీ అగ్రనేతలకు ఫిర్యాదు చేశారు. మంత్రి అచ్చెన్నాయుడిని టీడీపీ శ్రేణులు నిలదీశారు. ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు తీరుపై సొంత పార్టీ నేతలే మండిపడుతున్నారు. 2 రోజుల కిందట చిట్టెల గ్రామ టీడీపీ సర్పంచ్ తుమ్మలపల్లి శ్రీనివాస్‌ను ఎమ్మెల్యే కొలికపూడి దుర్భాషలాడారు. దీంతో మనస్తాపం చెందిన సర్పంచ్ భార్య కవిత ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. విజయవాడ ఆయుష్ ఆసుపత్రిలో కవిత చికిత్స పొందుతున్నారు.కృష్ణా జిల్లా తిరువూరుకు చెందిన మీడియా ప్రతినిధులు కూడా శనివారం చంద్రబాబును కలిశారు. స్థానిక టీడీపీ ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావుపై ఫిర్యాదు చేశారు. దీంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఇబ్బందికర పరిస్థితి ఎదురైంది. కొలికపూడి ఎప్పటికప్పుడు వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం, విసుగు పుట్టించే కార్యక్రమాలతో ఇప్పటికే పార్టీ నాయకత్వానికి తలనొప్పి ఎదురవుతోందనే కామెంట్స్ వినిపిస్తున్నాయి.ఎమ్మెల్యే ద్వారా అవమానం, బెదిరింపులు జరుగుతున్నాయని కొన్ని ఆధారాలను చంద్రబాబుకు చూపించారు. ఆయనపై చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రిని కోరారు. ఈ నేపథ్యంలో తనకు అన్నీ తెలుసని.. సమస్యను పరిష్కరిస్తానని ముఖ్యమంత్రి చంద్రబాబు వారికి హామీ ఇచ్చినట్టు తెలిసింది.కొలికపూడి శ్రీనివాసరావు అమరావతి రైతు ఉద్యమం ద్వారా వెలుగులోకి వచ్చారు. నాలుగేళ్ల పాటు ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు. ఈ క్రమంలో టీడీపీ అధినేత చంద్రబాబుతో సన్నిహితంగా మెలిగారు. దీంతో టీడీపీ పొత్తుల తొలి జాబితాలో ఆయనకు తిరువూరు నుంచి టికెట్ లభించింది. టీడీపీ నేతృత్వంలోని కూటమికి మద్దతు పలకడంతో.. తిరువూరు నుంచి సులువుగా గెలిచి తొలిసారి రాష్ట్ర అసెంబ్లీలో అడుగుపెట్టారు. ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత కొలికపూడి దూకుడు పార్టీని ఇబ్బందులకు గురిచేస్తోందనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. ఎన్నికలు ముగిసిన వెంటనే, సత్వర న్యాయం పేరుతో వైసీపీ నాయకుడి ఇంటిని కూల్చివేయాలని ఆయన ప్రయత్నించడం కలకలం సృష్టించింది. ఈ ఇష్యూలో చంద్రబాబు జోక్యం చేసుకోవలసి వచ్చింది. కొలికపూడి దూకుడు స్వభావంపై చంద్రబాబు మందలించారు.ఇటు స్థానిక టీడీపీ నేతలు కూడా కొలికపూడిపై తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు. చిట్టెల సర్పంచ్ తుమ్మలపల్లి శ్రీనివాసరావు .. తనను ఎమ్మెల్యే వేధిస్తున్నారని ఆరోపించారు. ఇటు నేరుగా మీడియానే ముఖ్యమంత్రికి ఫిర్యాదు చేసింది. దీంతో టీడీపీ అధినేత, సీఎం చంద్రబాబు ఎలాంటి నిర్ణయం తీసుకుంటారనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.మరోవైపు టీడీపీ వర్గాల నుంచి వచ్చిన ఫీడ్ బ్యాక్ కూడా ఆయన పనితీరుపై ప్రతికూల ప్రభావం చూపింది. మూడున్నర నెలల్లోనే స్థానిక టీడీపీ శ్రేణులు కూడా ఆయనపై అసంతృప్తి వ్యక్తం చేశారు. పార్టీ క్యాడర్ నుంచి ఐవీఆర్ఎస్ ద్వారా సేకరించిన అభిప్రాయాలు కూడా.. ఆయన వైఖరితో నియోజకవర్గంలో పార్టీ ప్రయోజనాలకు నష్టం కలిగిస్తోందని వచ్చాయి.

షణ్ముఖ
వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక
ప్రకాశం





# వెంకటేశ్వరస్వామితో సైకో జగన్ ఆటలాడినందుకే 11 సీట్లు

## ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్థన్‌రావు

## పవన్ కళ్యాణ్ చేపట్టిన పశ్చాత్తాప దీక్షకు సంఘీభావంగా ఒంగోలులో కూటమి ఆధ్వర్యంలో దీక్షలు

4



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 30)**

కలియుగ దైవం వెంకటేశ్వర స్వామి తో సైకో జగన్ ఆటలాడుకున్నందుకే 11 సీట్లకు పరిమితం అయ్యాడని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు తీవ్ర వ్యాఖ్యలు చేశారు. తిరుపతి లడ్డు కల్తీ జరిగిన తీరుకు నిరసనగా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చేపట్టిన ప్రాయశ్చిత్త దీక్షకు ఎన్డీఏ కూటమి తరపున సంఘీభావంగా రాష్ట్రవ్యాప్తంగా వెంకటేశ్వర స్వామి దేవాలయాల్లో ప్రాయశ్చిత్త దీక్ష చేపడుతున్నామని ఆయన తెలిపారు. సమతా నగర్‌లోని వెంకటేశ్వరస్వామి గుడిలో ఎన్డీఏ కూటమి తరపున సోమవారం జరిగిన ప్రాయశ్చిత్త దీక్ష సందర్భంగా గుడిలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మీడియాతో ఆయన మాట్లాడుతూ అధికారం వస్తుంటుంది, పోతుంటుంది కాని అధికారమే పరమావధిగా ఇష్టానుసారంగా వ్యవహరించడం సైకో జగన్మోహన్ రెడ్డికే దక్కిందని అన్నారు. ఐదేళ్ల పరిపాలనలో 151 సీట్లు వచ్చాయని విర్ర వీగార,ని అందుకే కలియుగ దైవమైన వెంకటేశ్వర స్వామి 11 సీట్లకే పరిమితం చేశారని విమర్శించారు. ఎన్డీఏ కూటమి తరపున రాష్ట్ర వ్యాప్తంగా ప్రాయశ్చిత్త దీక్షలు నాలుగు రోజులు పాటు చేపడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. జనసేన అధ్యక్షుడు రియాజ్ మాట్లాడుతూ కలియుగదైవమైన వెంకటేశ్వర స్వామి అందరికీ ఆరాధ్యమని, అలాంటి దేవాలయంలో భక్తులకు పంచే లడ్డులో నాణ్యత కాకుండా జంతువుల కొవ్వు కలవడం అత్యంత దుర్మార్గమని అన్నారు. జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చేపట్టిన దీక్షకు మద్ధతుగా ఎన్డీఏ కూటమి దీక్షలు చేపట్టిందని పేర్కొన్నారు. జనసేన నేత కంది రవిశంకర్ మాట్లాడుతూ తిరుపతి లడ్డు అతి పవిత్రమైనదని ఎవరైనా లడ్డు పెడితే భక్తి పూర్వకంగా దాన్ని కళ్ళకు అద్దుకొని తింటామని, అటువంటి లడ్డును అపవిత్రం చేసిన వారిని కఠినంగా శిక్షించాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సింగరాజు రాంబాబు, రాచగొర్ల వెంకట్రావు, బండారు మదన్, పావురి వెంకటేశ్వరరెడ్డి, చలపతి రాంబాబు, మంచాల వెంకటేశ్వర్లు, జనసేన, టిడిపి నాయకులు పగిడి రాములు, రాయిని రమేష్, నాగిశెట్టి బ్రహ్మయ్య, ఆలా నారాయణ, బెల్లం సుబ్బారావు, మేడికొండ మోహన్, చుండి మల్లికార్జున్, పసుపులేటి మాధవరావు, రాయని సుధాకర్, తెలుగు మహిళలు రావుల పద్మజ, ఆర్ల వెంకటరత్నం, పెద్దిశెట్టి వరలక్ష్మి, నిడమనూరి పావని, కె కుసుమకుమారి, బీరం అరుణరెడ్డి, బోను దుర్గా, కొక్కిలిగడ్డ లక్ష్మి, గుంజి విజయలక్ష్మి, దుర్గా, ఉప్పలపాటి నాగేంద్రమ్మ, దుర్గమల్లేశ్వరి, అజీమున్నీశా, జనసేన సీనియర్ వీర మహిళలు బొందిల శ్రీదేవి, కోసూరి శిరీష, ప్రమీల, గోవిందమ్మ, ఆకుపటి ఉష, ముంతాజ్, శిరీష సుంకర, కళ్యాణి, వాసు కే నాయుడు, ఎన్ ప్రమీల, వై అనూష, కళ్యాణి, తదితరులు పాల్గొన్నారు.

# దామచర్ల సత్యకు సోదరుడు శుభాకాంక్షలు





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 30)**

ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డు ఛైర్మన్‌గా నియమితులైన దామచర్ల సత్య వారి సోదరుడు ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావును సోమవారం ఒంగోలులోని ఆయన నివాసం నందు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా దామచర్ల సత్య కు సోదరుడు, ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌తో పాటు జనసేనపార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్ కూడా ఉన్నారు.

# బాధితులను పరామర్శించిన మార్కాపురం ఎమ్మెల్యే కందుల



**(షణ్ముఖ వెలుగు, పొదిలి, సెప్టెంబర్ 30)**

ఆదివారం కాటూరివారిపాలెం, అగ్రహారం మధ్య జరిగిన ట్రాక్టర్ బోల్తా ప్రమాదంలో గాయపడిన కాటూరివారిపాలెం బాధితులను ఒంగోల్ కిమ్స్ హాస్పిటల్ నందు సోమవారం మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ప్రమాద బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని హాస్పిటల్ యాజమాన్యాన్ని కోరారు. ప్రభుత్వం తరుపున అన్ని విధాలుగా అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. ఎమ్మెల్యే వెంట పొదిలి మండల తెలుగు యువత అధ్యక్షులు పోపూరి నరేష్ బాబు, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వరికుంట్ల అనిల్ (పండు), చాగంటి వెంకట్రావు, దంతులూరి వెంకట్రావు, చెన్నారెడ్డి, వెంకట్రావు, రావిపాటి అశోక్, గౌస్, తదితరులు ఉన్నారు.



# నీట్ కోచింగ్ నిమిత్తం దీపికకు రూ.70 వేలు ఆర్థిక సాయం



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 30)**

సూర్య శ్రీ దివ్యాంగుల చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ మండవ మురళీకృష్ణ ద్వారా శిఖా దీపిక కి నీట్ కోచింగ్ నిమిత్తం హెచ్ 20 సంస్థ సూచన మేరకు ప్రవాసా భారతీయులు బండారి సతీష్, మద్దినేని శిల్ప, పలువురు సమకూర్చిన రూ.70వేలను సోమవారం తన కార్యాలయంలో అందించారు. ఈ సందర్భంగా మండవ మురళీకృష్ణ మాట్లాడుతూ దీపిక తల్లిదండ్రులు కూలి పనులు చేసుకుని జీవనం కొనసాగిస్తున్నారు. పిల్లలను చదివించుకోలేని పరిస్థితులలో సూర్య శ్రీ ట్రస్ట్ కార్యదర్శి షేక్ సర్దార్ భాషని సంప్రదించారన్నారు. దీంతో ప్రవాస భారతీయులు సహకారంతో నగదు అందించడం జరిగిందన్నారు. దీపిక బాగా చదువుకుని ఇంకా ఉన్నత చదువులు చదువుకోవాలని అందుకు సూర్యశ్రీ ట్రస్ట్ అండగా ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సలహాదారుడు మండవ సుబ్బారావు, జనసేవ శ్రీనివాసరావులు పాల్గొన్నారు.

# 15వ డివిజన్‌లో కమిషనర్ పర్యటన



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 30)**

నగరంలోని 15వ డివిజన్ పరిధిలోని రాంనగర్ సచివాలయ పరిధిలో కమీషనర్ కె వెంకటేశ్వరరావు సోమవారం పర్యటించారు. ఈ పర్యటనలో మొదటగా రాంనగర్ మొదటి లైన్ నుంచి ఎన్‌సిఏపి నిధులతో నిర్మితమవుతున్న జిమ్, పార్క్‌ల అభివృద్ధి గురించి ఎఈని అడిగి తెలుసుకున్నారు. మిగిలిన పనులను త్వరలోనే పూర్తి చేసే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. అలానే 15వ ఫైనాన్స్ నిధులతో నిర్మిస్తున్న మెయిన్ కాలువ నిర్మాణ పనులను పరిశీలించి వాటిని కూడా త్వరలోనే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం రాంనగర్ 1వ లైన్ నుంచి 8వ లైన్ వరకు మెయిన్ కాలువ మీద, రోడ్ మీద ఆక్రమించి ఉన్న బంకులు, తోపుడు బండ్లను వెంటనే తొలగించాలని పట్టణ ప్రణాళిక విభాగం వారికి ఆదేశాలు ఇచ్చారు. రాంనగర్ 1వ లైన్ మొదట్‌లో గల చికెన్ షాప్‌ని వెంటనే తీసివేయాలని దాని యజమానికి ఆదేశాలు ఇచ్చారు. రిమ్స్ హాస్పిటల్స్ ఎదురుగా అంబులెన్స్‌లను పార్క్ చేయనివ్వకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని ట్రాఫిక్ డిపార్ట్మెంట్ వారిని కమీషనర్ కోరారు. అలానే కాలువలు, రోడ్లు పరిశుభ్రంగా ఎందుకు ఉంచటం లేదని రాంనగర్ సచివాలయ సానిటరీ సెక్రటరీ, శానిటరీ ఇన్స్పెక్టర్ పై ఆగ్రహం వ్యక్తం చేసారు. మెయిన్ రోడ్ పైన మట్టి దిబ్బలను, డివైడర్ మధ్యలో గల ఎండిపోయిన చెట్లను వెంటనే తీసివేయాలని సానిటరీ విభాగం వారికి ఆదేశాలు ఇచ్చారు. అలానే మున్సిపల్ రోడ్డుని మార్క్ చేసి ఎవరు అయినా మున్సిపల్ స్థలం, రోడ్ ఆక్రమించియున్న యెడల వారికి వెంటనే ఆయా నిర్మాణాలను తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని సచివాలయ ప్లానింగ్ సెక్రటరీ, టౌన్ ప్లానింగ్ సిబ్బందికి ఆదేశాలు ఇచ్చారు. రాంనగర్ 8వ లైన్ దగ్గర బిలాల్ హెూటల్ వారు రోడ్డుపై పెట్టిన టిఫిన్ బండిని వెంటనే తీసివేయాలని హెూటల్ యజమానికి సూచించారు. ఆ తరువాత మెయిన్ కాలువని పరిశీలించి హీరో షో రూమ్ ఎదురుగా ఎందుకు వంక తిరిగిందో, మునిసిపల్ ప్లాన్ ప్రకారం సరిగా ఉందో లేదో సర్వేయర్ చేత కొలత వేయించి రిపోర్ట్ ఇవ్వాలి అని చెప్పారు. కాలువలు, రోడ్లు ప్రతి రోజు కూడా శుభ్రంగా ఉండాలని, మురుగు నీరు అంత కూడా కాలువలోకి పోయే విధంగా రోడ్డుకు ఇరువైపులా ఉన్న మట్టిని, కాలువల్లో నీరు పోకుండా పేరుకుపోయిన చెత్తను వెంటనే తీసివేయాలని సానిటరీ సిబ్బందికి ఆదేశాలు ఇచ్చారు. ఈ పర్యటనలో నగర పాలక సంస్థ కమీషనర్‌తో పాటు 15వ డివిజన్ కార్పొరేటర్, 15వ డివిజన్ తెలుగుదేశం అధ్యక్షులు, 15వ డివిజన్ జనసేన నాయకులు, నగర పాలక సంస్థ పట్టణ ప్రణాళిక సిబ్బంది, సానిటరీ విభాగపు సిబ్బంది, రాంనగర్ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.







## వెంకటేశ్వరస్వామితో సైకో జగన్ ఆటలాడినందుకే 11 సీట్లు







## జనసేనలో చేరిన మామిడిపాలెం వాసులు



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 30)**

ఒంగోలు నగరంలోని 30వ డివిజన్‌లో ఉమ్మడి ప్రకాశం జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు షేక్ రియాజ్, రవి శంకర్ గ్రూప్ అధినేత కంది రవిశంకర్ సమక్షంలో సోమవారం మామిడిపాలెంకు చెందిన పలువురు మహిళలు, యువత జనసేన పార్టీలో చేరారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలన్నారు. పార్టీలో చేరిన వారిలో గుంటూరి అనిత, సంపూర్ణ, స్వప్న, రాజేశ్వరి, శైలజ, పాపా, గుంటూరి అజయ్ పాల్, నవీన్, మనోజ్, ఫ్రాన్సిస్, తదితరులు ఉన్నారు.

## ఎపి మారిటైమ్ బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్యకు అభినందనలు



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 30)**

ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డు ఛైర్మన్‌గా నియమితులైన దామచర్ల సత్యనారయణ (సత్య)ని సోమవారం పలువురు ప్రముఖులు మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకేలు అందజేసి శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. అభినందనలు తెలిపిన వారిలో ప్రముఖ వ్యాపారవేత్త మండవ మురళీకృష్ణ, గుండ్లకమ్మ సామాజిక సాహిత్య సేవా సమాఖ్య అధ్యక్షుడు మండవ సుబ్బారావు, దుగ్గినేని వెంకటరావులు ఉన్నారు.

# సూరిదేముడు ఆదర్శనీయుడు

## అట్టహాసంగా సూరిదేముడు ఉద్యోగ విరమణ వేడుక

**(షణ్ముఖ వెలుగు, కంటకాపల్లి, కొత్తవలస మండలం, సెప్టెంబర్ 30)**

మండలంలోని వీరనారాయణం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న కళ్ళెంపూడి సూరిదేముడు అందరికీ ఆదర్శనీయుడని ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఆత్మీయులు అన్నారు. ప్రధానోపాధ్యాయుడిగా కళ్ళెంపూడి సూరిదేముడు ఉద్యోగ విరమణ మహెూత్సవం సోమవారం ఉపాధ్యాయులు, ఆత్మీయులు, కుటుంబ సభ్యులు, విద్యార్థుల మధ్య అంగరంగ వైభవంగా సాగింది. ఈ కార్యక్రమానికి వేపాడ మండల విద్యాశాఖాధికారి జగదీష్, గతంలో జామి ఎంఈఓగా పని చేసిన వై అప్పలనాయుడు, అశోక్ రాజు, ఎపిటిఎఫ్, పిఆర్‌టియు సంఘ పెద్దలు హాజరై మాట్లాడారు. సూరిదేముడు మాస్టర్ ముక్కుసూటి మనిషి అని, నిజాయితీ పరుడని, నిరాడంబరత, కష్టం విలువ తెలిసిన వ్యక్తి అని, తన దగ్గర విద్య నేర్చుకున్నవాళ్ళు నేడు ఎందరో ఉపాధ్యాయులుగా, వివిధ రంగాల్లో ఉన్నత స్థాయిల్లో ఉన్నారన్నారు. తన పిల్లలను కూడా ప్రభుత్వ పాఠశాలలోనే చదివించి ఉపాధ్యాయ లోకానికే ఆదర్శంగా నిలిచారని తెలియజేసారు. ఆయన ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయుడు అని తెలిపారు. సూరిదేముడు ఉద్యోగ విరమణ మహెూత్సవ వేడుకలో ఆయన సహధర్మచారిని అన్నపూర్ణమ్మ, కుమారులు గణపతి, ప్రభాకర్, కుమార్తె సంతోషి, అల్లుడు త్రినాధ్, కుటుంబ సభ్యులు ఎంతో ఆనందంగా గడిపారు. ఆయన శేష జీవితం ఆరోగ్యంగా, సంతోషంగా ఉండాలని అందరూ ఆకాంక్షించారు.









On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL 16448. e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com